తెలంగాణ ప్రగతిలో 'కేటీఆర్'ది చెరగని ముద్ర

- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బర్త్‌డే వేడుకల్లో పార్టీ నేతలు
- వృద్ధులు, రోగులకు పండ్లు, అనాథలకు దుస్తుల పంపిణీ

తెలంగాణ రాష్ట్ర ప్రగతిలో 'కేటీఆర్'ది చెరగని ముద్ర బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖల మంత్రిగా పని చేసిన ఆయన.. ఖమ్మం నగరాన్ని కూడా హైదరాబాద్‌కు దీటుగా అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు జిల్లా వ్యాప్తంగా వేడుకలు, సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వృద్ధాశ్రమాల్లోని వృద్ధులకు, ఆసుపత్రుల్లోని రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఆశ్రమాల్లోని అనాథలకు దుస్తులు అందజేశారు. పలు శరణాలయాల్లో కేకులు కట్ చేశారు. పలు చోట్ల మొక్కలు నాటారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ప్రజా శ్రేయస్సు కోసం పరితపించే కేటీఆర్.. ఇలాంటి పుట్టిన రోజులను మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

– నెట్‌వర్క్

ఖమ్మంలో మొక్కలు నాటుతున్న పగడాల, కురాకుల

ఖమ్మంలో వృద్ధులకు పండ్లు, రొట్టెల పంపిణీ

బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో..

మధిరలో..

ముదిగొండలో..

చింతకానిలో..

బోనకల్లులో..

ఎర్రుపాలెంలో..

కూసుమంచిలో..

లబ్ధిదారుల ఎంపిక పకడ్బందీగా ఉండాలి

ఖమ్మం కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

మామిళ్లగూడెం, జూలై 24: మహిళాశక్తి పథకంలో భాగంగా జిల్లాలో లబ్ధిదారుల ఎంపికను పకడ్బందీగా చేపట్టాలని ఖమ్మం కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ అధికారులకు సూచించారు. మహిళాశక్తి పథకం యూనిట్లకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో సంబంధిత అధికారులతో బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఆయా ప్రాంతాల్లో డిమాండ్‌ను అనుసరించి యూనిట్లను ఎంపిక చేయాలని సూచించారు. బ్యాంకు లింకేజీతో రుణాలు అందించాలని సూచించారు. ఒకే ప్రాంతంలో ఒకే రకమైన యూనిట్లు లేకుండా చూడాలన్నారు. మెడికల్ షాపులు, విత్తనాలు, పురుగుమందుల దుకాణాలు, మీసేవా కేంద్రాలు ఏర్పాటు చేస్తే వాటికి తప్పనిసరిగా లైసెన్సులు ఉండాలన్నారు. మండలాల వారీగా ఎంపికైన యూనిట్లను గ్రౌండింగ్ చేయాలని ఆదేశించారు. అయితే, యూనిట్లు గ్రౌండింగ్ తరువాత సదరు మహిళలు ఆయా వ్యాపారాలోల నిలదొక్కుకునే వరకు అధికారుల పర్యవేక్షించాలని సూచించారు. ఇన్‌చార్జి అదనపు కలెక్టర్, డీఆర్‌డీవో సన్యాసయ్య, అదనపు డీఆర్‌డీవో నూరుద్దీన్, డీపీఎం శ్రీనివాసరెడ్డి, రేవతి, దర్గయ్య, శ్రీనివాస్, పద్మ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఎంచుకోవాలి: కలెక్టర్

రఘునాథపాలెం, జూలై 24: విద్యార్థి దశలోనే ఉన్నతమైన లక్ష్యాన్ని ఎంచుకొని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ పిలుపునిచ్చారు. మండలంలోని వీ వెంకటాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదిని సందర్శించి విద్యార్థులతో మమేకమై కాసేపు వారితో ముచ్చటించారు. టాయిలెట్లు, తాగునీరు, లైటింగ్, మధ్యాహ్న భోజన నాణ్యత తదితర అంశాలను పరిశీలించారు. కల్వకుర్తిలో జరిగిన సౌత్‌జోన్ క్రీడాపోటీల్లో ఫుట్‌బాల్ విభాగంలో మూడో స్థానంలో రాణించిన బాలికలను కలెక్టర్ అభినందించారు.

ఖమ్మం ఎంవీఐగా శ్రీనివాసరావు బాధ్యతల స్వీకరణ

రఘునాథపాలెం/ ఖమ్మం, జూలై 24: ఖమ్మం ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ (ఎంవీఐ)గా జేఎన్ శ్రీనివాసరావు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అశ్వారావుపేట చెక్ పోస్టులో ఏఎంవీఐగా విధులు నిర్వహిస్తున్న ఆయన.. బదిలీల్లో భాగంగా ఎంవీఐగా ప్రమోషన్ పొంది ఖమ్మం వచ్చారు. ఆర్‌టీసీ ప్రమాద రహిత వారోత్సవాల్లో భాగంగా ఖమ్మం బస్ డిపోలో బుధవారం ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

ఖజానా శాఖలో ముగిసిన బదిలీల ప్రక్రియ

మామిళ్లగూడెం, జూలై 24: ఖజానా శాఖ జిల్లా కార్యాలయంలోని వివిధ విభాగాల్లో బదిలీల ప్రక్రియ బుధవారంతో ముగిసింది. పలువురు అధికారులు, ఉద్యోగులు ఇక్కడి నుంచి రిలీవ్ అయి వారి బదిలీ స్థానాలకు వెళ్లారు. ఆయా ప్రాంతాల నుంచి బదిలీపై వచ్చిన వారు ఇక్కడ విధుల్లో చేరారు.

హెడ్‌కానిస్టేబుళ్లకు ప్రమోషన్

మామిళ్లగూడెం, జూలై 24: భద్రాద్రి జోన్-4 పరిధిలో పనిచేస్తున్న పలువురు హెడ్‌కానిస్టేబుళ్లకు ఏఎస్సైలుగా ప్రమోషన్లు కల్పించి బదిలీ చేస్తూ పోలీస్ శాఖ ఉన్నతాధికారులు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన వారిలో పి.నారాయణరెడ్డి, కే.శైలజ, టీ.బాలస్వామి ఉన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పోలేపాంగు రాజేశ్వర,** W/o : **వెంకన్న, వయస్సు :** 40సం॥లు, **వృత్తి :** ప్రైవేటు ఉద్యోగి, **నివాసం :** సుబ్లేడు గ్రామం తిరుమలాయపాలెం మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని తిరుమలాయపాలెం మండలము, సుబ్లేడు గ్రామ రెవిన్యూ, సబ్లేడు గ్రామపం చాయితీ పరిధిలోని సుబ్లేడు గ్రామకంఠం నందు గల ఇంటి నెం. 5-147(అసెస్మెంట్ నెం. 703), యొక్క స్థలము, విస్తీర్ణము : 136-22 చ॥గ॥ లేక 113.87 చ॥మీ॥ అందులో నిర్మించబడిన RCC Roof House యొక్క నిర్మాణ వైశాల్యం 322-50 చ॥అ॥ మరియు, **డాక్యుమెంట్ నెం. 1669/2024,** AC Sheet Roof House యొక్క నిర్మాణ వైశాల్యం : 180.81 చ॥అ॥ గలట్టి ఈ దాన సెటిల్‌మెంట్ దస్తావేజు స్థిరాస్తినకు సరిహద్దులు : **తూర్పు :** గ్రామపంచాయితీ రోడ్డు, **పడమర** : ఇతరుల భాళీ స్థలం, **ఉత్తరం :** వి.వీరన్న గారి గృహము & వారి గృహమునకు వెళ్ళు దారి, **దక్షిణం :** పీ. జగ్గయ్య గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

జిల్లా మత్స్యశాఖ అధికారి బాధ్యతల స్వీకరణ

ఖమ్మం వ్యవసాయం, జూలై 24: జిల్లా మత్స్యశాఖ అధికారిగా రాజనర్సయ్య బాధ్యతలు స్వీకరించారు. ఐడీవోసీలోని మత్స్యశాఖ కార్యాలయంలో బుధవారం ఆయన చార్జ్ తీసుకున్నారు. ఇప్పటివరకూ జిల్లా మత్స్యశాఖ అధికారిగా పనిచేసిన ఆంజనేయశర్మ.. సాధారణ బదిలీలో భాగంగా నిజమాబాద్ జిల్లా అధికారిగా బదిలీ అయిన విషయం విదితమే. కాగా, ఆయన స్థానంలో నియమితులైన రాజనర్సయ్య బుధవారం ఖమ్మం వచ్చి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయనను మత్స్యపారిశ్రామిక సంఘం నాయకులు సత్కరించారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : డీఎంసీ

ఖమ్మం, జూలై 24: ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని మెప్మా డీఎంసీ సుజాత సూచించారు. ఇందిరా మహిళాశక్తి పథకంపై పట్టణ సమాఖ్య సభ్యులు, రీసోర్స్ పర్సన్లకు ఖమ్మంలో బుధవారం ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధిలో ముందుకు సాగాలని సూచించారు.

'మధ్యవర్తుల ప్రమేయం లేకుండా అనుమతులు'

ఖమ్మం, జూలై 24: మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు కేఎంసీ కమిషనర్ అభిషేక్ తెలిపారు. టీఎస్ బీపాస్ విధానం ద్వారా దీనిని అమలు చేస్తున్నట్లు చెప్పారు. ఖమ్మంలోని కేఎంసీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన జిల్లా స్థాయి లే అవుట్ అప్రూవల్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లా అధికారులు పాల్గొన్నారు.

చేనేతవస్త్ర ఉత్పత్తుల ప్రదర్శనశాల ప్రారంభం

ఖమ్మం, జూలై 24: పుట్టపాక మహిళా చేనేత వస్త్ర ఉత్పత్తుల సహకార సంఘం ఆధ్వర్యంలో శ్రీసాయి చేనేత హస్తకళా ప్రదర్శన ఎగ్జిబిషన్‌ను పద్మశాలీ సంఘం రాష్ట్ర ప్రాంతీయ అధ్యక్షుడు, కేఎంసీ కార్పొరేటర్ కమర్తపు మురళి ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్‌లో బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చేనేత కళాకారులు తీర్చిదిద్దిన వస్త్రాలను ఆదరించాలని కోరారు.

కూలీల ఆటో బోల్తా

కూసుమంచి, జూలై 24: పాలేరులో నాట్లు వేసేందుకు వచ్చిన కూలీల ఆటో బుధవారం పల్టీ కొట్టిన భగత్‌వీడు వద్ద జరిగింది. ఈ ప్రమాదంలో ఘటనలో 9 మందికి గాయపడగా అందులో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. సూర్యాపేట జిల్లా నడిగూడెం మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కూలీలు రోజూ పాలేరు ప్రాంతాల్లో వరి నాట్ల కోసం వస్తుంటారు. ఈ క్రమంలో బుధవారం నాటు వేసి ఇంటికి వెళ్తుండగా ప్రమాదవశాత్తు ఆటో పల్టీ కొట్టింది. ఆ ఘటనలో 9 మందికి గాయాలు కాగా ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. స్థానికులు 108కు ఫోన్ చేసి ఖమ్మం ఆసుపత్రికి తరలించారు.

ఖమ్మం-నెమలి బస్సు వేళలు మార్చాలని వినతి

వైరారూరల్, జూలై 24 : గ్రామస్తులు, విద్యార్థులు, ప్రయాణికుల సౌకర్యార్థం ఖమ్మం నుంచి నెమలి, నెమలి నుంచి ఖమ్మం రూట్‌లో తిరిగే బస్సు సర్వీసు వేళలు మార్చాలని కోరుతూ దాచాపురం, గరికపాడు ఎంపీటీసీ మాగంటి సుందరమ్మ ఖమ్మం ఆర్టీసీ ఆర్ ఎంకు బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఖమ్మం డిపో నుంచి నెమలికి ఉదయం 6.30 గంటలకు నడిచే బస్సు వేళలను 7 గంటలకు, అలాగే సాయంత్రం నెమలి నుంచి ఖమ్మంకు వచ్చే బస్సు సమయాన్ని 4.15 గంటలకు నెమలి నుంచి ప్రారంభమయ్యే విధంగా చూడాలని కోరారు. బస్సు సమయం మార్చడం వల్ల విప్పలమడక, లింగన్నపేట, నారపనేని పల్లి గ్రామాలకు చెందిన పాఠశాల పిల్లలు, కళాశాల విద్యార్థులు, ప్రయాణికులు, నిత్యం రాకపోకలు సాగించే గ్రామస్తులకు సౌకర్యవంతంగా ఉంటుందని వినతిలో పేర్కొన్నారు.

చిట్‌ఫండ్ బాధితుల ఆందోళన

మామిళ్లగూడెం, జూలై 24: ఖమ్మంలోని ఓ చిట్ ఫండ్ కార్యాలయం ఎదుట చిట్ బాధితులు బుధవారం ఆందోళన చేశారు. బాధితులు, స్థానికుల కథనం ప్రకారం.. ఖమ్మం బైపాస్ రోడ్డులో ఉన్న ఓ చిట్‌ఫండ్ సంస్థ.. సభ్యుల నుంచి చిట్స్ కట్టించుకుంది. కానీ కొందరు సభ్యుల కాలవ్యవధి తీరినప్పటికీ వారికి తమ నగదును చెల్లించలేదు. దీంతో తమ నగదును చెల్లించాలంటూ సదరు సభ్యులు బుధవారం సంస్థ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు.

'స్మార్ట్‌కిడ్జ్' జ్యూట్‌బ్యాగుల ఆవిష్కరణ

జ్యూట్‌బ్యాగులను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 24: ఖమ్మం స్మార్ట్‌కిడ్జ్ పాఠశాల ఆధ్వర్యంలో తయారుచేసిన జ్యూట్‌బ్యాగులను కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాఠశాల బాధ్యులు సామాజిక బాధ్యతతో జ్యూట్‌బ్యాగులను పంపిణీ చేస్తుండడం అభినందనీయమన్నారు. కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య తదితరులు పాల్గొన్నారు.

డైట్ కళాశాలను సందర్శించిన ట్రైనీ కలెక్టర్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 24: ఖమ్మంలోని డైట్ కళాశాలను ట్రైనీ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ బుధవారం సందర్శించారు. ఇక్కడ చదువుతున్న డీఈఎడీ విద్యార్థులకు ఇంగ్లిష్ పాఠాలు బోధించారు. కళాశాల బాధ్యులు ప్రసాద్, సైదులు, యర్రమల శ్రీనివాసరావు, కేవీ మాధవరావు, నగేశ్, అమీర్‌ఖాన్, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు రేపు స్పాట్ కౌన్సెలింగ్

ఖమ్మం ఎడ్యుకేషన్, జూలై 24: ఖమ్మంలోని టేకుల పల్లిలో గురుకుల జూనియర్ కళాశాలలో ఇంటర్, ఒకేషనల్ కోర్సుల మొదటి సంవత్సరంలో మిగిలిన ఖాళీల భర్తీకి కోసం ఈ నెల 26న స్పాట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సునీత బుధవారం తెలిపారు. ఖమ్మంలోని టేకులపల్లి గురుకులంలో 26న బాలికలకు, తిరుమలాయపాలెం గురుకులంలో 27న బాలురకు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వివరించారు.

'వీవీపాలెం'ని సందర్శించిన టెస్కాబ్ బృందం

రఘునాథపాలెం, జూలై 24: మండలంలోని వీ వెంకటాయపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాన్ని హైదరాబాద్‌కు చెందిన టెస్కాబ్ బృంద సభ్యులు బుధవారం సందర్శించారు. సొసైటీ వ్యాపారాలు, రుణాల వివరాలు, గోదాము నిర్వహణ, రికార్డుల నమోదు, బంగారం తాకట్టుపై రుణాలు, దీర్ఘకాలిక అప్పులు, వసూళ్లు వంటి అంశాల గురించి సీఈవోని అడిగి తెలుసుకున్నారు.

జాతీయ ఉషు పోటీలకు ఇద్దరు క్రీడాకారులు

ఖమ్మం సిటీ, జూలై 24: తమిళనాడు కొయంబత్తూరు కేపీఆర్ ఇంజినీరింగ్ కాలేజీలో ఈ నెల 26 నుంచి జరుగనున్న 23వ జాతీయస్థాయి జూనియర్ ఉషు పోటీలకు ఖమ్మం పటేల్ స్టేడియానికి చెందిన ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారు. రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్న జీ.సాత్విక్‌నాయుడు (తైజిక్వాన్ ఈవెంట్), బీ.విష్ణువర్ధన్ (80 కేజీలు సాన్ ద విభాగం) అర్హత సాధించారు. వీరిని జిల్లా యువజన క్రీడల అధికారి సునీల్‌రెడ్డి, కోచ్ పరిపూర్ణాచారి ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయి పోటీల్లో రాణించి ఖమ్మానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన డీఈవో

కొణిజర్ల, జూలై 24: మండలంలోని కొణిజర్ల, తనికెళ్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలను ఖమ్మం డీఈవో సోమశేఖరశర్మ బుధవారం సందర్శించారు. పాఠశాలలో తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి వారి విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఎస్.సత్యనారాయణ, శ్యాంసన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలు'

వైరాటౌన్, జూలై 24: ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు అదనపు కలెక్టర్ డి.మధుసూదన్‌నాయక్ అన్నారు. బుధవారం ఏన్కూరు మండల కేంద్రంలోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

కారేపల్లి, జూలై 24: మండల పరిధిలోని మేకలతండా గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జాటోత్ సైదులు(32) తన వ్యవసాయ క్షేత్రంలోని పాల ఉత్పత్తి కేంద్రంలో పనులు చేస్తుండగా పాము కాటు వేసింది. దీంతో సైదులు వెంటనే వైద్యం కోసం బైక్‌పై వలస కూలీని తీసుకొని కారేపల్లి వెళ్తుండగా మోరీని ఢీకొట్టాడు. ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగాయాలు కావడంతో స్థానికులు ఖమ్మం తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్లు స్థానికులు తెలిపారు.

డివైడర్‌ను ఢీకొట్టిన అంబులెన్స్

కూసుమంచి, జూలై 24: సూర్యాపేట-ఖమ్మం జాతీయ రహదారిపై బుధవారం అంబులెన్స్ డివైడర్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో ఒకరికి గాయాలైన ఘటన బుధవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం నుంచి హైదరాబాద్ వెళ్తున్న అంబులెన్స్ నేలకొండపల్లి, కూసుమంచి క్రాసింగ్ రోడ్డు వద్ద నిర్మించిన బ్రిడ్జి వద్ద డివైడర్‌ను ఢీకొట్టడంతో అంబులెన్స్ డ్రైవర్ రాముకు గాయాలయ్యాయి. స్థానికులు క్షతగాత్రున్ని ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. కూసుమంచి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రేషన్‌బియ్యం పట్టివేత

సత్తుపల్లి, జూలై 24: మండల పరిధిలో 54 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. వ్యాన్‌లో గుంటూరు తరలించేందుకు సిద్ధపడుతుండగా బుధవారం తెల్లవారుజామున హెడ్‌కానిస్టేబుల్ చెన్నారావు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **చిన్నం పోలమ్మ** W/o : **ఉదయ్‌రాజ, వయస్సు :** 41సం॥లు, **వృత్తి :** గృహిణి, **నివాసం :** ఇ.నెం.5-39/9, రేపల్లెవాడ గ్రామం ఏన్కూరు మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు.కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా ఏన్కూరు మండలం, ఏన్కూరు గ్రామపంచాయితీలో చేరిన ఏన్కూరు గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన గృహనిర్మిత నివేశన స్థలము, విస్తీర్ణము : 141.66 చ॥గ॥ =118.44 చ॥మీ॥ అందు గల ఇంటి నెంబరు :2-17/1, అసెస్మెంట్ నెం. 299గా, **డాక్యుమెంట్ నెం. 1885/2024,** గల గృహము యొక్క అర్‌సీసీ నిర్మాణ వైశాల్యం 880.00 చ॥అ॥, అట్టి గృహమునకు గల విద్యుత్ సర్వీసు మీటరు, విద్యుత్ వగైరా ఫిట్టింగులతో గల గృహము యొక్క వాస్తవ అద్దె విలువ రూ. 8,000/- గృహము యొక్క వయస్సు 10 సం॥ అట్టి గృహనిర్మిత నివేశన స్థలమునకు సరిహద్దులు :**తూర్పు :** కొడెం భరత్ గారి భాళీ స్థలం, **పడమర :** గ్రామంచాయితీ రోడ్డు, **ఉత్తరం :** కొంగర వీరయ్య గారి గృహము, **దక్షిణం :** సందిరాల లక్ష్మి గారి గృహము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **వైరా బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **మీర్జా కథరీఖిగ్,**S/o:**మున్నరీఖిగ్, వయస్సు :** 44సం॥లు, **నివాసం :** ఇ.నెం.2-193, గుబ్బగుర్తి గ్రామం కొణిజర్ల మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, కైయములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి 3 రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం రిజిస్ట్రేషన్ డిస్ట్రిక్ట్, వైరా సబ్ రిజిస్ట్రారు వారి అధికార పరిధిలో గల ఖమ్మం జిల్లా పరిషత్ ఏన్కూరు మండల పరిషత్, ఏన్కూరు గ్రామపంచాయితీలో చేరిన ఏన్కూరు గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన గృహనిర్మిత నివేశన స్థలము, విస్తీర్ణము : 141.66 చ॥గ॥ =118.44 చ॥మీ॥ అందు గల ఇంటి నెంబరు :2-17/1, అసెస్మెంట్ నెం. 299గా, **డాక్యుమెంట్ నెం. 1885/2024,** గల గృహము యొక్క అర్‌సీసీ నిర్మాణ వైశాల్యం 880.00 చ॥అ॥, అట్టి గృహమునకు గల విద్యుత్ సర్వీసు మీటరు, విద్యుత్ వగైరా ఫిట్టింగులతో గల గృహము యొక్క వాస్తవ అద్దె విలువ రూ. 8,000/- గృహము యొక్క వయస్సు 10 సం॥ అట్టి గృహనిర్మిత నివేశన స్థలమునకు సరిహద్దులు :**తూర్పు :** సుబ్లేడు నుండి ఏన్కూరు వెళ్ళు రోడ్డు, **దక్షిణము:** 20 అడుగుల వెడల్పు గల ప్రతిపాదిత రోడ్డు, **పడమర:** ప్లాటు నెంబరు : 03 స్థలము, **ఉత్తరము :** కీర్తి సీతారామమ్మ గారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వ రంగ సంస్థ) Together, Syndicate

ఖమ్మం మెయిన్ శాఖ (0775)
1-7-70, మధుకాన్ కాంప్లెక్స్, ఖమ్మం.
తెలంగాణ, cb775@canarabank.com

ఇ-వేలం అమ్మకం ప్రకటన

ఇ-వేలం తేది & సమయం: 28-08-2024న ఉ. 11.30 గం. నుండి మ. 12.30 గం. వరకు (అమ్మకం ముగిసేంతవరకూ ప్రతిసారీ 5 నిమిషాల కాలవ్యవధి గల అపరిమిత పొడిగింపులతో). బయానా దాఖలుకు చివరి తేది: 27-08-2024న సా. 4.00 గం. వరకు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) నిబంధనతో చదువబడే సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన/చార్జ్ చేయబడిన, కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే నిర్మాణాత్మక/భౌతిక స్వాధీనం చేసుకోబడిన దిగువ తెలిపిన స్థిరాస్తులు దిగువ తెలిపిన విధంగా **కెనరా బ్యాంక్**కు బకాయిలు + దానిపై వర్తించిన వడ్డీ మరియు బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు **"ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా మరియు అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన"** విక్రయించబడతాయని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది.

రుణగ్రహీత పేరు: సాయి రామ్ పాల్లి ఫామ్ (ప్రొపైటర్‌షిప్), యజమాని పోలిక ఇందిరా, ఇ.నెం.432/ఎ/1, రఘునాథపాలెం, ఖమ్మం ఖమ్మర్ అర్బన్ మండలం, ఖమ్మం- 507002. బానోత్ మురళీదర్ సింగ్ (హామీదారు మరియు తనఖాదారు), తండ్రి శ్రీ రామ్‌లాల్, ఇ.నెం.8-6-113, శుక్రవారపుపేట, ఖమ్మం అర్బన్, ఖమ్మం-507001.

మొత్తం బకాయి: రూ. 50,14,754.84 (యాభై లక్షల పద్నాలుగు వేల ఏడు వందల యాభై నాలుగు రూపాయల ఎనభై నాలుగు పైసలు మాత్రమే) మరియు వర్తించని వడ